# చారిత్రాత్మక విశ్లేషణా సారాంశము

# (A Summary of Historical Analysis)

## ఉపోద్ఘాతం

పౌలు వరుస కొరింథీ పత్రికలను వ్రాసినప్పుడు కొరింథులో జరుగుచుండిన దానిని గూర్చి మనం ఏమి నేర్చుకున్నామో వాటిని ఈ పాఠంలో మొదట సంక్షిప్తపరు ద్దాము. ఆ తర్వాత, కొరింథీ సంఘ పరిస్థితిని గూర్చి మన ఊహ (hypothesis)ను నింపునట్లు సహాయపడే మిగిలిన చారిత్రాత్మక వివరాల కోసం చూద్దాం. 2వ భాగంలో మనం సాహిత్యపరమైన విశ్లేషణ చేద్దాం. అంటే, అక్కడున్న పరిస్థితికి పౌలేమి చెప్పాడో మనం విశాల భావంలో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. మన చారిత్రాత్మక విశ్లేషణ కొరకై చెల్లుబాటయ్యే వాదన ప్రాముఖ్యతను మనం అభినందించ గలము. మనం చేసే పని చెల్లడానికి లేఖనాల విశ్లేణను జరిగించుటకై మనం సిద్ధంగా ఉండాలి.

ఈ పని చేయడానికి బైబిలును ప్రక్కన పెట్టాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, సువార్తలను చదువుట వలన పరిసయ్యులను పరిచయం చేసుకోవడం సహాయకరమవుతుంది. క్రీస్తు యొక్క క్రొత్త సంఘాలను చెడగొట్టడానికి కొంత మంది యూదులు ఎలా పని చేశారు అనే మన దృష్టిని గలతీ సమస్యను గూర్చిన సమాచారం హెచ్చిస్తుంది. అపొస్తలుల కార్యములు పద్దెనిమిదవ అధ్యాయం నుండి ఇరవైయవ అధ్యాయం వరకు అధ్యయనం చేయడం అవసరం. అయిననూ, పౌలు కొరింథీ పత్రికలను ఎందుకు వ్రాసెను అనే దానిని గూర్చి బలమైన ఊహను రూపొందించ డానికి మనం తప్పక తెలుసుకోవాల్సిన వాటిని పత్రికలు వాటంతట అవే బయలు పరుస్తాయి. వాఖ్యానాలు మరికొన్ని ఇతర సహాయకరమైన సాధనాలు ఉపయోగ పడవచ్చు, కాని కేవలం మన స్వంత ఊహను మనం రూపొందించిన తర్వాతే అవి ఉపయోగపడతాయి.

డినామినేషన్లు, రోమన్ కథోలిక్ మరియు ఈస్టర్న్ ఆర్థోడాక్స్ సంఘాలు శతాబ్దాల తరబడి ఉనికిలో ఉండటానికి గల కారణం ఏమిటంటే -వారి అనుచరులు తమ ముందటి తరంలో ప్రకటించినవారు, బోధించినవారు వదిలి వెళ్లిన వ్యాఖ్యానాలను చదివి వాటిని ఆలకిస్తారు గనుక వారు వాటినే నమ్ముతారు. లేదంటే, వారు ఈ సంఘాల ఉనికిని గూర్చి గాని బైబిలు రహిత విభిన్న సిద్ధాంతాలను గూర్చి గాని తెలుసుకొని యుండేవారు కాదు. "మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, **యేక మనస్సుతోను ఏక తాత్పర్యముతోను"** అనేది దేవుని సంఘానికి పౌలు యొక్క విన్నపమైయున్నది (1 కొరింథీ. 1:10). "క్రైస్తవ మతాచార్యులు" ప్రస్తుతం చెప్పబడిన ఈ **దృష్టాంతము** అసాధ్యమని నిర్ణయించారు; అయిననూ, వారిది మనుష్య జ్ఞానము (1 కొరింథీ. 3:18-20). దేవుని రాజ్యాన్ని విభజించడానికి ప్రయత్నించే సాహసం సాతాను తప్ప ఇంకెవరు చేస్తారు?

మనమంతా దేవుని వాక్యాన్ని అధ్యయనం చేసి అదేమి చెప్తుందని అప్పటికే నమ్మామో మనం దానినే చెప్పడానికి అలవాటుపడ్డాము. ఈ విధానం నేర్చుకొనే ప్రక్రియకు నష్టాన్ని కలిగించేదని (detrimental) సైన్సు విద్యార్థులకు తెలుసు. మనం చేసే దేవుని వాక్య అధ్యయనానికి బైబిలు వ్యాఖ్యాన సూత్రాలను అన్వయిం చుటకు గల కారణం ఏమిటంటే, మనం ఇప్పటికే నమ్మిన దానిని లేఖనాలు చెప్తున్నాయని మనం అనుకొనకుండ ఉండుట కొరకే. క్రైస్తవులు క్రీస్తుకు శిష్యులు. మనం మనకు గాని ఇతర ప్రజలకు గాని శిష్యులుగా మారాలని కోరుకోము. **పౌలు ఈ పత్రికలను వ్రాయడానికి గల ముఖ్య కారణమేమిటంటే -కొరింథీ క్రైస్తవులు పౌలుకు గాని అపొల్లోకు గాని కేఫాకు గాని లేదా ఇతర స్త్రీ పురుషులకు గాని శిష్యులుగా మారకుండా కాపాడు నిమిత్తమైయున్నది** (1 కొరింథీ. 1:12). పరిశుద్ధాత్మ వలన పౌలుకు మరియు ఇతరులకు ఇవ్వబడిన దేవుని వాక్యమును అభ్యసించడాన్ని బట్టి క్రైస్తవులు క్రీస్తుకు శిష్యులుగా మారుదురు (లూకా 14:26, 27, 33; గలతీ. 1:6-10).

> *ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే. -జ్ఞానులను వారి కుయుక్తిలో ఆయన పట్టుకొనును; మరియు -జ్ఞానుల యోచనలు వ్యర్థములని ప్రభువునకు తెలియును అని వ్రాయబడియున్నది. కాబట్టి యెవడును మనుష్యులయందు అతిశయింప కూడదు.* 1 కొరింథీ. 3:19-21.

## పాఠం

2వ కొరింథీ పత్రికగా పిలువబడుతున్న పౌలు నాల్గవ పత్రిక యొక్క చివరి నాలుగు అధ్యాయాల నుండి మనం పెద్ద మొత్తంలో సేకరించిన సమాచారాన్ని మరొక వైపు చూస్తూ ఈ సారాంశాన్ని ప్రారంభిద్దాం. గత పాఠంలో "మీరు, మేము మరియు వారు" అని పేరు పెట్టిన మూడు వరుసలను మరొకసారి చూడండి. పౌలు తాను గుర్తించిన విషయాలను "మీరు" అనే ప్రజల గుంపుకు వ్రాసాడు. అతడు "కొంతమంది ప్రజలు"గా గుర్తించిన వారిని "వారు" అనే గుంపుగా తరచూ సూచించాడు. పౌలు తన పత్రికలలో వివరిస్తున్న సందర్భమునందు "వారు" అనే గుంపు ఒక భాగమని మనస్సులో ఉంచుకొందాము. అతడు చివరి పత్రికను వ్రాసియుండగా వారు అప్పుడు కనబడినవారు మాత్రమే కాదు. పౌలు మొదటి పత్రికను వ్రాసినప్పుడు కూడా వారు అక్కడ ఉన్నారు. "వారు" అనే గుంపు తాము కొరింథీ సంఘంలో ఒక భాగమని చెప్పుకోవడం కన్పిస్తుంది. పౌలు పొందిన అదే అపొస్తలత్వము యొక్క శక్తిని పొందామని కొంతమంది చెప్పుకొన్నారు (2 కొరింథీ. 11:12-15). పౌలు వారిని సాతాను బృందపు సభ్యులని స్పష్టంగా గుర్తించాడు. ఇది అనుకూలమైన గుర్తింపు మరియు దీనిని మన చారిత్రాత్మక విశ్లేషణకు

"ఖచ్చితమైన సమాచారం"గా అంగీకరించాలని కోరుతున్నాము. ఖచ్చితమైన సమాచారాన్ని మరియు సూచించబడిన సమాచారాన్ని రెండిటిని మనం సేకరించాము. సూచించబడిన సమాచారంగా మనం చూసే దానిపై పౌలు ఖచ్చితమైన ప్రకటన అగ్రగామిగా ఉంటుంది.

ఇప్పుడు **"వారు"** అనే గుంపును తయారు చేసిన ప్రజలను గూర్చి మనం తెలుసు కోగలమని మనమంతా ఎదురుచూడాలి. వారు ఈ కొరింథీ దృశ్యంలో చురుకుగా ఉన్న వ్యక్తులైయున్నారు. వారు చురుకైన వారు; ప్రతిఫలంగా, ఈ "దొంగ అపొస్తలులు" ఎవరో మరియు వారి ఉద్దేశాలేమిటో మనం తెలుసుకోనంత వరకు కొరింథీ పత్రికలను మనం రచనా ఒరవడిలో (ongoing narrative) సరిగా చదవలేము. ఇది వారు తమ్మును గూర్చి చెప్పుకున్న దానిని తెలుసుకున్నంత తేలిక కాదు. వారు సాతాను నిమిత్తం అపొస్తలులుగా వేషం వేసారని పౌలు వారిని గూర్చి చాలా స్పష్టంగా చెప్పాడు. పౌలు అడిగిన వాటిని బట్టి ఒక ఉపయోగకరమైన కీలక సమాచారం మనకు బయల్పడింది; "వారు హెబ్రీయులా? నేనును హెబ్రీయుడనే. వారు ఇశ్రాయేలీ యులా? నేనును ఇశ్రాయేలీయుడనే. వారు అబ్రాహాము సంతానమా? నేనును అట్టివాడనే. వారు క్రీస్తు పరిచారకులా? (వెఱ్ఱివాని వలె మాటలాడుచున్నాను), నేనును మరి యెక్కువగా క్రీస్తు పరిచారకుడను" 2 కొరింథీ. 11:22, 23. ఇలాంటి విషయాలను గూర్చి అన్యజనులు అతిశయించరు. యేసును క్రీస్తుగా అంగీకరించని యూదులే మృతుల పునరుత్థానము లేదని చెప్పినట్లు మనం ఇప్పటికే ప్రస్తావించాము. అయినప్పటికినీ, వారు కొంత గ్రీకు తత్వశాస్త్రములో పట్టబడిన అన్యజనులైయుండ వచ్చును, లేక కొంతమంది అసలు పునరుత్థానమే లేదని చెప్పే యూదా సద్దూకయ్యుల సిద్ధాంతముపై ఆధారపడిన వారైయుండవచ్చును (మత్తయి 22:23; 1 కొరింథీ. 15:12).

అయిననూ, పౌలు ఈ దొంగ అపొస్తలులు యూదులని సూచించే మరికొన్ని ఇతర కీలక ఆధారాలను మనకు తెలియజేసాడు. 1వ కొరింథీ పత్రికలో, అతడు మోషే మరియు క్రీస్తు మధ్య ఉన్న సంబంధమును గూర్చి అన్యజనులతో అధిగమించ బడిన ఈ సంఘానికి జాగ్రత్తగా వివరించాడు (1 కొరింథీ. 10:1-12). 2వ కొరింథీ పత్రికలో మోషే ధర్మశాస్త్రము బహుశ ఎవరో ఒకరి చేత తెలియజేయబడినదని మనం తెలుసుకోవడం తప్ప మనం ఈ తలంపును అంతగా పట్టించుకోము. 2 కొరింథీ. 3:12-16 చూడండి. క్రీస్తు సువార్తను వక్రీకరించడానికి గాని లేదా క్రీస్తు సువార్తకు ముసుగువేయడానికి గాని అన్యజనులకు మోషేను గూర్చి బోధించటం లేదు (2 కొరింథీ. 4:1-5). ఈ దొంగ అపొస్తలులు మోసగించువారై యున్నారు గనుక వారలా చేయడానికి సమర్థులు. ఈ యూదులకు అలాగే అపొ. కార్య. 18:6, 14-17లో ఉన్న వృత్తాంతంలోని ప్రజలకు గుణంలో పోలిక ఉంది. వాస్తవానికి, యేసు అద్భుతాలు ప్రదర్శించినప్పుడు కూడా ఆయన్ని నిందించిన స్వనీతిపరులైన పరిసయ్యులచేత ఈ గుణలక్షణాలు కనుపరచబడటం మనం చూస్తాం (లూకా 5:21, 30; 6:7-11).

ప్రజల్ని తమ శిష్యులుగా చేసుకోవాలని కోరు స్వనీతిపరులైన వ్యక్తులు అసూయ తోను మత్సరముతోను నిండుకొనినవారు (అపొ. కార్య. 13:45). వారు ప్రత్యేకించి తమ శిష్యుల క్షేమమును గూర్చి ఆసక్తిలేని వారైయున్నారు (గలతీ. 4:17). వారు, వారితో వారే సరిచూచుకొని, వారిని వారే మెచ్చుకుంటారు (2 కొరింథీ. 5:12). ఇది వారి "అతిశయం" (2 కొరింథీ. 10:12, 17). ఇది వారేమైయున్నారో తెలియజేస్తుంది. ఇదే విధమైన "స్వనీతి" ప్రవర్తన చాలా వరకు నేటి మత ప్రపంచములో బహు స్పష్టం. "క్రైస్తవ పాఠశాలల"ని ప్రకటించుకొను ప్రజలు కూడా "తమ రక్షరేకులు వెడల్పుగాను తమ చెంగులు పెద్దవిగాను" చేసుకోవడానికి అప్పుడు మరియు ఇప్పుడు ఇష్ట పడుతున్నారు (మత్తయి 23:5).

సాతాను కొమ్ములతోను, శూలములాంటి తోకతోను ప్రజలకు కన్పించడు. వాడు వెలుగు దూత వేషంవేస్తాడు. కొరింథులో విరోధులు (antagonists)గా మారిన సాతాను బృందపు వారు (agonists) సాతాను ఉపయోగించిన అవే తంత్రాలను ఉపయోగిస్తారని పౌలు హెచ్చరించాడు. వారు "నీతి పరిచారకుల"వలె ఉన్నట్లు వేషం వేస్తారు (2 కొరింథీ. 11:15). కొరింథులోని కొంతమంది సంఘసభ్యులు క్రీస్తు చుట్టూ కాక మనుష్యుల చుట్టూ తిరగడం ఎందుకు ప్రారంభించారో మనం దృఢపరచుకొను చుండగా పైన చెప్పబడిన యూదులను మన మనస్సులో ఉంచుకోవాలి. కొరింథీ పత్రికలను చదవడంలో "అతిశయించుట" అనేది పెద్ద భాగాన్ని పోషిస్తుంది. పౌలు ఈ క్రింద ఒక సవాలు విసిరాడు.

> *ఎవడైనను తాను ప్రవక్తననియైనను ఆత్మ సంబంధిననియైనను తలంచుకొనిన యెడల, నేను మీకు వ్రాయుచున్నవి ప్రభువు యొక్క ఆజ్ఞలని అతడు దృఢముగా తెలిసికొన వలెను. ఎవడైనను తెలియనివాడైతే తెలియనివాడు గానే యుండనిమ్ము.* *1 కొరింథీ. 14:37, 38.*

మనం రెండవ పాఠంలో ఒక అపొస్తలుని అద్భుతమైన కర్తవ్యాన్ని గూర్చి మరియు శక్తిని గూర్చి అభ్యసించాము. 2వ కొరింథీ పత్రికలోని చివరి నాలుగు అధ్యాయాలలో పౌలు మనకిస్తున్న సమాచారాన్ని బట్టి **ఒక అపొస్తలుని కార్యాలయము**ను గూర్చి మనం మరింత ఖచ్చితంగా చెప్పగలము. "కార్యాలయము" అనే పదం యొక్క వాడకం ఈ లేఖనంలో అర్థం కాగలదు; "దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులు గాను... నియమించెను" (1 కొరింథీ. 12:28). ఒక అపొస్తలునిగా, పౌలు ప్రకటించు వానిగాను మరియు బోధకునిగాను పని చేసాడు. కాని గలతీ, కొరింథు మరియు ఇతర చోట్ల ఉన్న సంఘాలపై తనకున్న శక్తి మాత్రం దేవుడు తనను నియమించుట వలన పొందినది. యేసుక్రీస్తు అతడ్ని పిలిచి పంపించాడు (1 కొరింథీ. 1:1; 9:16; 11:2; 1 తిమోతి 2:5-7; 2 తిమోతి 1:11). అపొస్తలుడు అనగా అర్థమేమిటంటే "పంప

బడినవాడు" (one sent), అయితే పౌలు పంపబడిన వాడే. అతడు తనకున్న అపొస్తలత్వపు అధికారమును బట్టి తిమోతిని కొరింథు సంఘానికి పంపించాడు (1 కొరింథీ. 4:17; 16:10, 11). అపొస్తలుడైన పౌలుకు కొరింథీ సంఘానికి మధ్య తీతు రాయబారిగా పనిచేసాడు (2 కొరింథీ. 2:13; 7:6, 7; 2 కొరింథీ. 12:17). "తీతు ఎవడని యెవరైన అడిగిన యెడల అతడు నా పాలి వాడును మీ విషయములో నా జత పనివాడునై యున్నాడనియు..." (2 కొరింథీ. 8:23) పౌలు అన్నాడు.

తిమోతి మరియు తీతు ప్రకటించేవారైయున్నారు గనుక వారేమి చేసారో అది చేయడానికి శక్తిని పొందలేదు. క్రైస్తవులు ప్రకటించేవారు, ఎందుకంటె మనలో కొంత మంది ప్రకటిస్తారు. క్రైస్తవులు బోధకులు, ఎందుకంటే మనలో కొంతమంది బోధిస్తారు. ప్రకటించుట మరియు బోధించుట అనేది ఒక పని. తరచూ జరుగుతున్నట్లుగా ఒక ప్రకటించువానికి కార్యాలయం లేదు. ప్రకటించువానికి గనుక కార్యాలయం ఉంటే, బోధకునికి కూడా కార్యాలయం ఉండాలి. పెద్దలకి కార్యాలయం ఉంది. కొంత మంది పెద్దలు ప్రకటించువారిగా బోధకులుగా పని చేయవచ్చు (అపొ. కార్య. 14:23; 1 తిమోతి 5:17). పౌలువలె ఒక కార్యాలయానికి నియమించబడటానికి మరియు పౌలువలె ప్రకటించేవానిగా లేక బోధకునిగా ఉండటానికి మధ్యనున్న వ్యత్యాసం కొరింథీ విభజన వెలుగులో తప్పక గ్రహించబడాలి. తమకు తాముగా నియమించు కున్న దొంగ అపొస్తలులైన ప్రజలు అతిశయిస్తారు. అతిశయించడమనేది విభజనకు కారణమవుతుంది. విభజన అనే సమస్యను అపొస్తలుడైన పౌలు సరిచేయడానికి తన పత్రికలలో పని చేస్తున్నాడు. ఎందుకంటే దేవుని రాజ్యానికి సంబంధించిన సందర్భంలో విభజన అనేది అంగీకరించబడనిది (1 కొరింథీ. 4:18-21).

మన గత పాఠంలోని పటంలో ఉన్న **"మేము"** అనే వరుసను మరొక సారి చూడండి.

1. ఒక **అపొస్తలునిగా** "సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన" చేయడానికి పౌలు తన సందేశంలో దైవశక్తిని మరియు తన చేతిలో అధికారాన్ని కలిగి యున్నాడు (2 కొరింథీ. 10:1-8).
2. పన్నెండు మంది వలెనే అతడు అదే విధమైన అధికారాలతో **అపొస్తలునిగా నియమించబడ్డాడు** (2 కొరింథీ. 11:5; 12:11, 12).
3. పౌలు కొరింథుకు మూడవసారి వచ్చినప్పుడు సంఘములో ఉన్న పాపులను క్రమశిక్షణలో పెట్టునట్లు తన అధికారాన్ని ఉపయోగించాలని ప్రణాళిక వేసాడు (2 కొరింథీ. 13:2).

పౌలు తన అధికారాన్ని నిరంకుశముగా ఉపయోగించలేదు. అతడు ఇలా వ్రాసాడు, "కాబట్టి నేను మీ యొద్దకు వచ్చినప్పుడు పడద్రోయుటకు కాక, మిమ్మును కట్టుటకే ప్రభువు నాకు అనుగ్రహించిన అధికారము చొప్పున కాఠిన్యము కనపరచ కుండునట్లు దూరముగా ఉండగానే ఈ సంగతులు వ్రాయుచున్నాను" (2 కొరింథీ. 13:10). పౌలు యొక్క పరిచర్యా ప్రకటన (mission statement) క్రింది విధంగా చదువబడవచ్చును:

1. దేవుడునియమించిన చోట అతిశయముతో నేను సువార్తికుని పని చేస్తాను (2 కొరింథీ. 10:13, 18).
2. సంఘ విశ్వాసము ఎదుగుచున్న కొలది మనం మన సువార్తీకరణ చర్యను విస్తరింప చేద్దాము (2 కొరింథీ. 10:14-16).
3. "మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేయసిద్ధపడి యున్నాము" (2 కొరింథీ. 10:5, 6). యేసు సంఘాన్ని నిర్మించడం కోసం పౌలు యేసుతో పాటు జతపనివాడని మనం ఈ మూడు సంగతుల నుండి అర్థం చేసుకుంటున్నాము. కాబట్టి, పౌలు చేసేపని సంఘ ఎదుగుదలను బట్టి కొలవబడును (1 కొరింథీ. 3:10). ఇది క్రింది విషయాలను మనం అర్థం చేసుకొనుటకు సహాయం చేస్తుంది:
   - ఎ. "దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను" (2 కొరింథీ. 11:2).
   - బి. పౌలు తన ఆర్థిక భద్రతను లేక వ్యక్తిగత మహిమను నిశ్చయపరచు కోవడానికి అతడు కొరింథీ సంఘంలో సంఖ్యాపర సభ్యత్వాన్ని నిర్మించ లేదు (2 కొరింథీ. 11:7-10).
   - సి. అతని పని "ప్రేమ పూర్వకమైనది" (2 కొరింథీ 11:11).
   - డి. అతడు కొరింథీలో గొప్ప ఓర్పుతో ఒక అపొస్తలుని పనిని జరిగించాడు (2 కొరింథీ. 12:12).
   - ఇ. కొరింథులో బోధించడానికి మరియు సత్యముగా జీవించడానికి అతడు తనకున్న సమస్తాన్ని ఇచ్చాడు (2 కొరింథీ. 12:15; 13:8).

**"మీరు"** అనే గుంపును తెలుసుకోవడాన్ని బట్టి చారిత్రాత్మక విశ్లేషణలో ఉన్న మన క్లిష్టమైన పని పూర్తి చేయబడుతుంది. మన గత పాఠంలో గల పటమునందు మొదటి వరుసలో ఈ గుంపును మరొక సారి చూడండి. వారిలో మరియు వారితో ఏమి జరుగుతుందనేది కొరింథీ సంఘంలో ఏమి జరుగుతుందో తెలియజేస్తుంది. సంఘాన్ని మనం ఎంత బాగా అర్థం చేసుకుంటే, అంత బాగా "వారిని కట్టుటకు" పౌలు ఏమి వ్రాసాడో మనం అర్థం చేసుకోగలము (2 కొరింథీ.

10:8). వారిలోని అనేక సమస్యలు నేటికి క్రీస్తు సంఘాలలో ఇంకా కన్పిస్తూనే ఉన్నాయి గనుక మనకు ఈ సమాచారం ఎంతో అవసరం. కొరింథీ సంఘసభ్యుల గుణలక్షణాలను మనం ఈ క్రింద ఆలోచనచేద్దాం:

1. "సంగతులను పైపైననే మీరు చూచుచున్నారు" (2 కొరింథీ. 10:7). "పైపై ఆలోచన" చేసే ప్రజలు తమ తీర్పులను "మొదటి అభిప్రాయాలపై" (first impressions)నే వెల్లడి చేసేయవచ్చును. ప్రజల వస్త్రధారణను బట్టి వారు మాట్లాడే తీరును బట్టి ఈ ప్రజలు తాకబడతారు (2 కొరింథీ. 10:10). మంచి వస్త్రాలను ధరించుకొన్న శక్తివంతమైన వర్తమానికుడ్ని వారు ఇష్టపడ తారు. ప్రసంగం యొక్క సారాంశానికి వారు అంత ప్రాధాన్యతనివ్వరు.
2. వారి విశ్వాసము అల్పమైనది (low faith)గా ఉండవచ్చు; ప్రతిఫలంగా, వారి విధేయత నిదానము (slow obedience)గా ఆగిపోతుంది (2 కొరింథీ. 10:6, 15).
3. వారు కూడా హవ్వవలె, గొప్ప ప్రసంగాలు చేయగల వారికి తేలికగా బలయ్యారు. పాఠంలో గల సారాంశాన్ని బట్టి కాక వర్తమానికుని ఆకర్షణను బట్టి వారు పట్టబడియుండ వచ్చును (2 కొరింథీ. 11:1-6). 1 కొరింథీ. 2:4, 5 చూడండి.
4. లోకం వేటి గురించి అతిశయిస్తుందో వారు వాటిని గూర్చే అతిశయిస్తున్నారు (2 కొరింథీ. 11:16, 18). వెఱ్ఱివారివలె, వారు మనుష్యులను గూర్చి అతిశయపడుతున్నారు (1 కొరింథీ. 3:21).
5. కొంతమంది యూదులు తమ హోదాల (degrees)ను బట్టి, లేదా బహుశ తమ వంశ వృక్షమును బట్టి సంఘాన్ని వశపరచుకున్నారు (2 కొరింథీ. 11:19-22). వాస్తవానికి, ఈ దొంగ అపొస్తలులు సంఘము యొక్క డబ్బును తీసుకుని పరిశుద్ధుల పాత్రను పోషిస్తూ ఉండి యుండవచ్చు (2 కొరింథీ. 2:17). క్రీస్తు శరీరమువలె పని చేయడానికి బదులు బాగా తలాంతులు గలిగి బలవంతులైన వర్తమానికులకు తలవంచు కొంత మంది సభ్యులతో వారు వర్గ వ్యవస్థను వృద్ధి చేసియుంటారు. 1 కొరింథీ. 12:21-25లో ఉన్న శరీర భాగాల విలువను గూర్చిన సంభాషణ వలన ఇది సూచించబడింది.
6. **"మీరు"** అని కొంత మందిని పౌలు సూచించాడు, అయితే పౌలు తనను తాను "వ్యయపరచుకోవడానికి" సిద్ధపడింది ఈ (క్రింది) ప్రజల కొరకే కావచ్చును:

   ఎ. పౌలు పత్రికల వలన భయపడినవారు (2 కొరింథీ. 10:9).

   బి. వారు పౌలు ప్రకటించి బోధించే తీరును చిన్న చూపు చూసారు (2 కొరింథీ. 11:6).

   సి. వారు అతడ్ని పోషించడానికి ఇష్టపడియుండలేనివారైయున్నారు (2 కొరింథీ. 11:9).

   డి. పౌలు తమను ప్రేమించలేదని కొంత మంది భావించియుండవచ్చును (2 కొరింథీ. 11:11).

   ఇ. వారు ఇతర నిజ అపొస్తలులను మెచ్చుకున్నట్లుగా పౌలును మెచ్చుకొనక పోయి యుండవచ్చును (2 కొరింథీ. 12:11).

   ఎఫ్. అతడు వారి సొత్తును కావాలనుకున్నాడని కొంత మంది ఆలోచిస్తూ ఉండి యుండవచ్చును (2 కొరింథీ. 12:14).

   జి. కొంత మంది పౌలును ప్రేమించియుండకపోవచ్చును (2 కొరింథీ. 12:15).

   హెచ్. పౌలు తప్పు చేసినవానిగా భావించాడని, తనను తాను కాపాడుకోవడానికి వాదిస్తున్నాడని బహుశా కొంతమంది తలంచి యుండవచ్చును (2 కొరింథీ. 12:9).

   ఐ. కొంత మంది ప్రకృతి సంబంధులైన మనుష్యులుగా ప్రవర్తిస్తున్నారు(2 కొరింథీ. 12:20; 1 కొరింథీ. 3:1-4).

   జె. క్రైస్తవులందరి వలెనే కొంత మంది వారు విశ్వాసంలో ఉన్నారో లేదో పరీక్షించుకోవాల్సిన అవసరమున్నది (2 కొరింథీ. 13:5).

మనం పౌలు పత్రికలను అభ్యసిస్తుండగా కొరింథీ కథకు సంబంధించి మన మనస్సు నందుంచుకోవాల్సిన మూడు సంగతులున్నాయి. ఒకటి, అపొస్తలుడైన **పౌలు** రెండవది, క్రీస్తునందు పరిశుద్ధపరచబడిన **సంఘము** మరియు మూడవది, "అతిశయ కారణము వెదకువారు ఏ విషయములో అతిశయించుచున్నారో ఆ విషయములో వారును మా వలెనే యున్నారని కనబడు" **దొంగ అపొస్తలులు** 2 కొరింథీ. 11:12. పత్రికలను చదవడాన్ని బట్టి మనం ఈ సమాచారాన్ని పొందాము. కొంత మంది సభ్యులు వట్టి మనుష్యులుగా ఎలా నటిస్తున్నారో మనకు స్పష్టంగా సమాచారం "ముందే" అందింది. అక్కడ కొంతమంది మనుష్యుల తలాంతులను గూర్చి అసూయ మరియు కలహము ఉండెను (1 కొరింథీ. 3:3). వారు మనుష్యులను గూర్చి అతిశయ పడుచున్నారు (1 కొరింథీ. 3:21). పత్రికల గ్రంథకర్తను బట్టి ఇవి మనకు సంబంధించిన వాస్తవాలై యున్నాయి. ఈ పత్రికలలో ముందుకు తీసుకురాబడిన విషయాలు అనేకమైనవి ఉన్నాయి; అయినా సరే, మన చారిత్రాత్మక విశ్లేషణలో మనం సేకరించిన ఖచ్చితమైన వాస్తవాలతో ఈ విషయాలన్నిటిని మనం తప్పక వ్యాఖ్యానించాలి. ఈ నాలుగు పాఠాల్లో మనం సమాచారాన్ని సేకరించాము గనుక మూడు గుంపుల ప్రజలను గూర్చి మనకు మరింత సమాచారం అందింది. మనం "గుంపులు" అని చెప్తున్నాము, ఎందుకంటే పౌలు తనను "నేను" అనే ఏకవచనంతో సూచించుకోవడానికి బదులు, "మేము" అనే బహువచనంతో సూచించుకొన్నాడు.

పత్రికలలో ముందుకు వెళ్లునప్పుడు గ్రంథకర్త "ఆలోచనా సరళి"ని మనం వెంబడిస్తుండగా మరికొంత చారిత్రాత్మక సమాచారం చేర్చబడగలదు. మనం పత్రికలలోని ప్రతి భాగముపై చారిత్రాత్మక విశ్లేషణ చేసి ఆ తర్వాత ఆ సమాచారాన్ని సంపూర్ణ చిత్రానికి సర్దుతాము. పౌలు వారిని "సహోదరులారా" అని పిలిచినప్పటికినీ, "ఆత్మ సంబంధులైన మనుష్యులతో మాటలాడినట్లు నేను మీతో మాటలాడలేకపోతిని. శరీర సంబంధులైన మనుష్యులే అనియు, క్రీస్తునందు పసిబిడ్డలే అనియు, మీతో మాటలాడవలసివచ్చెను" (1 కొరింథీ. 3:1) అని అన్నాడు. వారిలో కొంత మంది ప్రవర్తన వలన విస్మయ మొందడాన్ని గూర్చి ఇది మనలను ముందుగానే హెచ్చరిస్తుంది.

ఉదాహరణకు, పౌలు "మీరేది కోరుచున్నారు? బెత్తముతో నేను మీ యొద్దకు రావలెనా? ప్రేమతోను సాత్వికమైన మనస్సుతోను రావలెనా?" (1 కొరింథీ. 4:21). అని అడగటాన్ని బట్టి మొదటి భాగమైన 1వ కొరింథీ మొదటి నాలుగు అధ్యాయాలను ముగించాడు తర్వాత ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకున్నాడని మనం తెలుసుకుంటాము. కొంతమంది సభ్యులు ఇతరులను అవిశ్వాసుల న్యాయసభలకు తీసుకువెళుతూనే ఉన్నారు. వారి బలహీనతలు వెలుగులోకి తీసుకురాబడ్డాయి మరియు దేవుని జ్ఞానాన్ని ఎలా అన్వయించుకోవాలో వారికి తెలియజేయబడింది. మన వ్యాఖ్యానం కోసం చారిత్రాత్మక సమాచారాన్ని "నేపద్యం" (back drop)గా ఉంచుకొని దానితో పాటు ఈ విషయాలలో ఒక్కొక్కదానిని ధ్యానించునట్లు మనం సమీపించాలి. ఈ విషయాలు మనకు ఎలా అర్థమిస్తున్నాయనే దానిని గూర్చి మనం ధ్యానించునట్లు ఇది మనకు సహాయపడును. బైబిలు విద్యార్థులందరూ వ్యాఖ్యాన కర్తలైయున్నారు. అయితే మనం మంచి వ్యాఖ్యానకర్తలమై యుండాలి.

సంఘాన్ని చీల్చడానికి దొంగ అపొస్తలులు సంఘంలోని కొంతమంది సభ్యుల ఆత్మీయ బలహీనత (ineptness)ను ఉపయోగించుకొనుటకు అవకాశం ఉందని మనం నేర్చుకున్న దాని నుండి గ్రహించగలగాలి. సంఘాలని పిలువబడేవి ఈ విధంగానే ప్రారంభించబడ్డాయి. వివిధ మతశాఖలను గూర్చి మనం మాట్లాడేటప్పుడు సభ్యులు అందరు కలిగియున్న సాధారణ ఉద్దేశం ప్రకారం వారు విభజింపబడ్డారని మన అర్థం. పళ్లు అమ్మే వ్యాపారి పళ్ల రకాలను బట్టి వాటిని వేరు చేస్తాడు. బాగా మాటలు చెప్పే ఆకర్షితుడైన వ్యక్తి వలన చాలా సార్లు మతశాఖల ఉద్యమాలు ప్రేరేపించ బడతాయి. వారెలా ఆలోచిస్తారో పౌలు వివరించాడు. వారు దేవుని వలన అంగీకరింప బడ్డారని చూపించుకోవడానికి వారు వేరవ్వాల్సిన అవసరముంది.

*మొదటి సంగతి యేమనగా, మీరు సంఘమందు కూడియున్నప్పుడు మీలో కక్షలు కలవని వినుచున్నాను. కొంతమట్టుకు ఇది నిజమని నమ్ముచున్నాను. మీలో యోగ్యు లైన వారెవరో కనబడునట్లు మీలో భిన్నాభిప్రాయములుండక తప్పదు. 1 కొరింథీ. 11:18, 19.*

నేటి సంఘాలు విభజనను జీవితంలో ఒక విధానంగా స్వీకరించినప్పటికిని, దేవుడు, యేసు, పరిశుద్ధాత్మ మరియు అపొస్తలుడైన పౌలు అలా చేయలేదు. దేవుని ఆలయంగా యేసు నిర్మించిన సంఘాన్ని గూర్చి ఆలోచించు వారికి విభజన అనంగీకారము. దేవుని రాజ్యాన్ని చీల్చాలని ఎవ్వరూ ఆలోచించరు. దేవుని రాజ్యము క్రీస్తు శరీరమందు శక్తితో కూడి పనిచేస్తుందని మనం గ్రహించినప్పుడు, విభజన అనేది ఏ మాత్రం అంగీకరించబడేది కాదని మనం అర్థం చేసుకోగలుగుతాము. రాజ్యములో క్రైస్తవులను దేవుని "కుమారులుగాను, కుమార్తెలుగాను" ఉంచి తిరిగి యేసు, దేవుని యొద్దకు చేర్చే రాజ్యము ఇదే (1 కొరింథీ. 15:24; 2 కొరింథీ. 6:18). దేవుని రాజ్యంలోకి యేసు తిరిగి తీసుకొచ్చే పిల్లలు తాను నిర్మించిన తీర్పునొందిన సంఘమైయుంటుంది. విభజన దేవుని నిత్యరాజ్యంలో అనుమతించబడదు, ఆ సమస్యను పరిష్కరించడానికి పౌలు వ్రాసాడు (1 కొరింథీ. 6:9).

## చర్చ కోసం ప్రశ్నలు

1. చారిత్రాత్మక విశ్లేషణతో బైబిలు బయటి సహాయం కోసం మనం చూడటానికి ముందు బైబిలు విద్యార్థులైన మనం మన మనస్సులలో రూపొందించుకోవలసింది ఏమిటి?
2. మన బైబిలు అధ్యయనము నందు బైబిలు వ్యాఖ్యాన సూత్రాలను మనం ఎందుకు అన్వయించాలి?
3. "వారు" అనే గుంపులో ఉన్న కొంత మంది ప్రజలు తాము కలిగియున్నామని చెప్పుకున్న అధికారాలు ఏమిటి?
4. ఈ అధికారాలు తమవని చెప్పుకున్న ఈ ప్రజలెవరో గుర్తించడానికి మనకు సహాయపడు రెండు కీలక అంశాలను పేర్కొనండి.
5. "వారికి మరియు వారు" అని పౌలు సూచించిన ప్రజల గుణలక్షణాలలో కొన్నిటిని పేర్కొనండి.
6. అసలైన "వేషం" వేసే వారు ఎవరు?
7. ఈ రోజు సంఘంలోని ఏ సభ్యుడూ కలిగియుండని అధికారమును అపొస్తలులు కలిగి యుండిరి, అదేమిటి?
8. పౌలు అపొస్తలునిగా కలిగియున్న అధికారాన్ని నేటి వరకు ఎవ్వరూ కలిగియుండక పోగా, కొరింథీ పత్రికలలో తిమోతి మరియు తీతుల పాత్రలు కనుపరచబడి యుండగా అవేమై యుండునో ఎవరైనా తలంచగలరా?
9. పౌలు ఒక అపొస్తలునిగా కలిగియున్న అధికారాన్ని గూర్చి తన వైఖరి ఏమై యుండెను?

10. ఒక సంఘాన్ని గూర్చి పౌలు మనస్సులో ఏమిఉంది ? ఎవరి దృక్పధం నుండి అతడు సంఘాన్ని చూచాడు?
11. పౌలు ఒకటిన్నర సంవత్సరం పాటు కొరింథీ సంఘానికి సువార్తను బోధించి నందుకు వారు అతనికి ఎంత చెల్లించారు?
12. 2వ కొరింథీ పత్రికలోని చివరి నాలుగు అధ్యాయాల నుండి “మీరు” అనే గుంపును అర్థం చేసుకోవడం ఎందుకని చాలా ప్రాముఖ్యమైనది?
13. కొంత మంది ప్రజలు “మీరు” అనే గుంపును వశపర్చుకోవడమనేది ఎలా కన్పిస్తుంది?
14. ఎంత మేరకు ఈ నిరంకుశులు వారిని “లోబరచుకొన్నారు?”
15. కొరింథీ సంఘ సమస్యలో “మొదటి అభిప్రాయములు” ఏ విధమైన పాత్రను పోషించాయి?
16. పౌలుకు సంబంధించినవారుగా కొంత మంది సభ్యులు ఎలా కన్పించారు లేదా వారు పౌలును ఎలా చూసారు?
17. పౌలు వారిని గూర్చి ఎలా భావించాడు?
18. మనం ఈ పత్రికలను ధ్యానించుచుండగా, మూడు “సూచనా విషయాలను” అర్థం చేసుకుని మన మనస్సులో ఉంచుకోవాల్సిన ప్రజలెవరు?
19. 1వ మరియు 2వ కొరింథీ పత్రికల అభ్యాసములోనికి “ఆత్మీయ ఎదుగుదల” అనేది ఒక కారకంగా ఎలా ఉంటుంది.
20. ఈ పత్రికలలో వివిధ విషయాల కొరకైన మన అధ్యయనానికి నేపధ్యంగా మనం ఉపయోగించాలని కోరుతున్న చారిత్రాత్మక విశ్లేషణను గూర్చి ఒక క్లుప్త పేరాను వ్రాయండి.